# పథకాలను మెచ్చే పార్టీలో చేరికలు

- **రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**
- **బీఆర్‌ఎస్‌లోకి రేవంత్ యువసేన నాయకుడు**

ధర్మారం, నవంబర్ 24: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మెచ్చే అన్నివర్గాలు బీఆర్‌ఎస్ వైపు చూస్తున్నాయని ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం వివిధ గ్రామాలకు చెందిన యువకులు శుక్రవారం ధర్మపురిలోని పార్టీ కార్యాలయంలో గులాబీ కండువా కప్పుకున్నారు. బంజేరుపల్లి గ్రామానికి చెందిన రేవంత్ రెడ్డి యువసేన సీనియర్ నాయకుడు తొర్తి రవి తన అనుచరులతో గులాబీ పార్టీలో చేరారు. కొత్తూరు గ్రామానికి చెందిన యువకులు, మల్లాపూర్ గ్రామానికి చెందిన యువకుడు గంధం ప్రశాంత్ మంత్రి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. సంక్షేమంలో తమ ప్రభుత్వం నంబర్ వన్‌గా నిలిచిందని చెప్పారు. పార్టీలో చేరిన నాయకులు బీఆర్‌ఎస్ విజయం కోసం పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో బంజేరుపల్లి సర్పంచ్ కల్లెం గంగారెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి గుర్రం మోహన్‌రెడ్డి, బంజేరుపల్లి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లశెట్టి కంతేశ్వర్,నాయకులు కల్లెం హన్మంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఈశ్వర్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం

మండంలోని చామనపల్లి గ్రామంలో శుక్రవారం ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. నమూనా బ్యాలెట్ పత్రాలతో ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుపై ఓటేసి కొప్పుల ఈశ్వర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో నాయకులు వేల్పుల నాగరాజు, మందపల్లి తిరుపతి, మాజీ సర్పంచ్ గౌడ శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ పాలమాకుల తిరుపతిరెడ్డి, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సుందరగిరి ఎల్లయ్య, సుందరగిరి మహేశ్, తీగుల్ల అంజిరెడ్డి, మందపల్లి గంగయ్య, సుందరగిరి భూమ రాజయ్య, కల్వావల బాపు, అనంతుల అర్జీ, సుందరగిరి స్వామి, లింగయ్య, కల్వావల లింగయ్య, మల్లయ్య పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కొత్తూరు యువకులు



మహిళకు నమస్కరించి ఓటు అభ్యర్థిస్తున్న పెద్దపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



కాల్వశ్రీరాంపూర్: బీఆర్‌ఎస్ లో చేరిన యువకులకు కండువాలు కప్పుతున్న పెద్దపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

# అబద్ధాల కాంగ్రెస్‌ను బొందపెట్టాలె

- **ఆ పార్టీ వచ్చేది లేదు.. గ్యారెంటీలు ఇచ్చేదిలేదు**
- **బీఆర్‌ఎస్ పాలనలోనే అన్నివర్గాలకు న్యాయం**
- **పెద్దపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**
- **కాల్వశ్రీరాంపూర్, ఓదెల మండలాల్లో ఎన్నికల ప్రచారం**

కాల్వశ్రీరాంపూర్/ ఓదెల నవంబర్ 24: 'అసెంబ్లీ ఎన్నికల వేళ అబద్ధాలతో ప్రజల ముందుకు వస్తున్న కాంగ్రెస్‌ను బొందపెట్టాలి..తొమ్మిదన్నరేండ్ల పాలనలో పేదల బతుకులు మార్చిన బీఆర్‌ఎస్‌ను ఆదరించాలి..' అంటూ పెద్దపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారం, పెగడపల్లి, గంగారం, ఊషన్నపల్లె, ఇద్లాపూర్, ఓదెల మండలకేంద్రం, కోలనూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా పల్లెల్లో దాసరికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. నెత్తిన పూలు జల్లుతూ అభిమానాన్ని చాటుకున్నారు. దాసరి మనోహర్‌రెడ్డి తన హ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. మళ్లీ గెలిపిస్తే చేయబోయే అభివృద్ధి పనులను ఏకరువుపెట్టారు. అనంతరం మాట్లాడుతూ 50 ఏండ్లలో జరగని అభివృద్ధి కేవలం తొమ్మిదేండ్లలోనే చేసి చూపించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేదిలేదు..ఆరు గ్యారెంటీలను ఇచ్చేదిలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై గ్రామాల్లో చర్చపెట్టాలని వివరించారు. కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ సారుకు అండగా నిలువాలని కోరారు. మీర్జంపేట, కాల్వశ్రీరాంపూర్ గ్రామాలకు చెందిన వాయుపుత్ర, రామదండు యూత్ సభ్యులు బీఆర్‌ఎస్ లో చేరగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీలు వంగళ తిరుపతిరెడ్డి, ఓదెల జడ్పీటీసీ గంట రాములు, బీఆర్‌ఎస్ సీనియర్ నేత సీ సత్యనారాయణరెడ్డి, సర్పంచులు కొనుకటి మల్లారెడ్డి, దొంతరవేన రజిత తిరుపతి, పుప్పాల నాగార్జునరావు, ఉప సర్పంచులు బోడకుంట్ల తిరుపతి, మేడి తిరుపతి, జంగా సుఖేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు కొల్లూరి రమాదేవి రాజమల్లు, సుముఖం నిర్మల– మల్లారెడ్డి, కదురు మానస –సతీశ్, మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్లు చదువు రాంచంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తం, ఆర్బీఎస్ మండల కన్వీనర్ నిదానపురం దేవయ్య, నాయకులు నూనేటి కుమార్, కూకట్ల నవీన్, బందారపు మల్లయ్య, దొంతరవేన ప్రభాకర్, అల్లం రాజేందర్, దొంతరవేన సంతోష్, కొట్టె రవీందర్, కొట్టె సమ్మయ్య, బోట్కు రవీందర్, కుంభం రాజ్‌కుమార్, నక్కల రాయమల్లు, దొంతరవేన వంశీకృష్ణ, కూతురు రాజేందర్, గొర్ల సంతోష్, బందెల శంకర్, గూళ్ల తిరుపతి, ఉగ్గె సమ్మయ్య, జంగ శ్రీనివాస్‌రెడ్డి, మేకల శ్రీనివాస్, హుస్సేన్, శ్రీనివాస్ ఉన్నారు. ఓదెలలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీపీ కునారపు రేణుకాదేవి, మాజీ ఎంపీటీసీ ఐరెడ్డి రేణుకా, ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆళ్ల రాజిరెడ్డి, ఆకుల మహేందర్, నేతలు బండారి ఐలయ్య, సాత్తూరి రవి, రేగుల తిరుపతి, ముంజాల బాపు, మద్దెల కమల–నర్సయ్య, మద్దెల శ్రీనివాస్, పందెన నర్సింగం, కనికిరెడ్డి సతీష్, పోలోజు రమేష్, తీర్తాల కుమార్, బుద్దె కుమార్ పాల్గొన్నారు.

# యువతికి ఎల్ ఎం కొప్పుల ట్రస్ట్ ఆర్థిక సాయం




యువతికి సాయం అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ధర్మారం, నవంబర్24: ధర్మారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నిరుపేద యువతి కొమ్ము మమతకు ఎల్‌ఎం కొప్పుల సోషల్ ఆర్గనైజేషన్ చైర్‌పర్సన్, మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత ఆర్థిక సాయాన్ని అందించి అండగా నిలిచారు. గ్రామానికి చెందిన కొమ్ము గంగవ్వ, బుచ్చయ్య దంపతుల కూతురు మమత. ఆమె తండ్రి బుచ్చయ్య మరణించగా తల్లి గంగవ్వ కుటుంబాన్ని పోషిస్తుంది. ఈ క్రమంలో మమత వివాహం నిశ్చయం కాగా ఆమె నిరుపేదరాలు కావడంతో సాయం అందించాలని గ్రామస్తుల వినతి చేశారు. ఈ మేరకు ఎల్‌ఎం కొప్పుల సోషల్ ఆర్గనైజేషన్ ద్వారా చైర్‌పర్సన్ స్నేహలత రూ.10 వేల ఆర్థిక సాయాన్ని పంపించారు. ఆ డబ్బులను స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవా రం నవ వధువు మమతకు అందజేశారు. సా యం చేసిన స్నేహలతకు మమత కుటుంబ సభ్యు లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కోమటిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ బానోతు రాజు నాయక్, మాజీ వీఎస్‌ఎస్ చైర్మన్ ఎలుక రాజయ్య పాల్గొన్నారు.

# వాట్సాప్ గ్రూప్ సభ్యుల చేయూత

ఎలిగేడు, నవంబర్ 24: మండలంలోని ధూళికట్టకు చెందిన దేవరాజు తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో విషయం తెలుసుకున్న వాట్సాప్ గ్రూప్ సభ్యులు, అడ్మిన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం వారి ఇంటికి వెళ్లి రూ. 14,200 ఆర్థికసాయం అందించారు. మృతుడు దేవరాజుకు గుంట భూమి కూడా లేదని, మానవతా దృక్పథంతో పేద కుటుంబానికి తమకు తోచినంత ఆర్థిక సాయం అందించామన్నారు. ఇక్కడ మాజీ సర్పంచ్ దేవ శ్రీనివాస్, సీహెచ్ శ్రీనివాస్, బూసారపు ఎల్లయ్య, దేవరాజు, ఎర్ర మల్లేశం, వీరగోని పర్శరాములు, దేవ అనిల్‌మోహన్ తదితరులున్నారు.



వృద్ధురాలికి నగదు అందిస్తున్న గ్రూప్ సభ్యులు

# అవకాశమిస్తే కష్టాలు తీరుస్తా

- **విరివిగా నిధులు తెచ్చి పట్టణాభివృద్ధికి కృషి చేస్తా**
- **ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయిస్తా**
- **మంథని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**

మంథని, నవంబర్ 24: ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశమిస్తే మంథని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథనిలో వాకర్స్, ఓపెన్ జిమ్ అసోసియేషన్ సభ్యులను ఓటు అభ్యర్థించారు. అనంతరం వారితో కలిసి అల్పాహారం తిన్నారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ వాకర్స్, ఓపెన్ జిమ్ అసోసియేషన్ సభ్యులంతా సమిష్టిగా తనను ఆశీర్వదించేందుకు రావడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్‌గా మంథని నియోజకవర్గాన్ని ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేశానన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి.. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానన్నారు. పట్టణంలోని బొక్కలవాగును మినీ ట్యాంక్ బండ్‌గా ఏర్పాటు చేయడంతో పాటు చెక్ డ్యాం నిర్మించానన్నారు. పట్టణంలో చెరువులను సుందరీకరించి, వాకింగ్ ట్రాక్‌లు, లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మంథని ప్రజల కోరిక మేరకు ప్రతీ వాకింగ్ ఏరియాలో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేస్తాని, అలాగే ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒకే కుటుంబం అనేక సంవత్సరాలు అధికారంలో ఉన్నా అభివృద్ధిని మాత్రం పట్టించుకోలేదన్నారు. మంథని ప్రాంత ప్రజలు ఓటు ద్వారా ఆశీర్వదిస్తే మంథని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పుట్ట మధూకర్‌ను వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే పట్టణంలోని హమాలీ కార్మికులతో పుట్ట మధూకర్ శుక్రవారం ఉదయం ముచ్చటించారు. ఈ సందర్భంగా వారి కలిసి టీ తాగుతూ పని వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు వారితో సరదగా గడిపారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. మీరు నాకిచ్చిన అవకాశంతో ఎమ్మెల్యేగా ఎన్నికై మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ఈ నియోజకవర్గ ప్రజల కష్టాలను తీర్చడంతో పాటు హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్నానని గుర్తు చేశారు.బీసీ బిడ్డగా మళ్లీ మీ ముందుకు వస్తున్నా ఓటు ద్వారా మరోసారి నన్ను ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హమాలీ కార్మికులను కోరారు.

### పార్టీలో చేరికల జోష్..

బీఆర్‌ఎస్‌లో చేరికల జోష్ కనిపిస్తున్నది. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీ నాయకులు బీఆర్‌ఎస్‌లోకి వస్తున్నారు. తాజాగా మంథనిలోని రాజగృహలో మహదేవపూర్ మండలం అంబట్‌పల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ తోపుచర్ల సులోచన, వావిలాల రాజేశ్వరీ, వెంకటి, రాజయ్య, పుట్ట స్వామి, పోచయ్యలతో పాటు వారి అనుచరులు 20 మంది, కాటారం మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు వేర్వేరుగా పార్టీలో చేరారు. వీరికి పుట్ట మధూకర్, మంథని నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జి ఈద శంకర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పుట్ట మధూకర్ మాట్లాడుతూ కార్యకర్తలు వారం రోజుల పాటు తీవ్రంగా సైనికుల్లా శ్రమించాలని కోరారు. ఈద శంకర్‌రెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంగా పేరున్న మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత పుట్ట మధూకర్‌కే దక్కుతుందన్నారు. నిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడిని అఖండ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తిచేశారు.



మంథనిలోని హమాలీ కార్మికులతో కలిసి టీ తాగుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్



మంథనిలోని రాజగృహలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న పుట్ట మధూకర్